# 18 వ వసంతంలోకి ... సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

బుధవారం 30 అక్టోబర్ 2024 | పేజీలు : 10


# ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి

▶▶ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ▶▶ ఖమ్మం జిల్లా మధిర నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ▶▶ వీసీలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని మిగతా 2లో



# బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

▶▶ సూపరిటెండెంట్లు, ఎన్యూమరేటర్ల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి ▶▶ రంగారెడ్డి జిల్లాలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది ▶▶ అందరం కలిసి ప్రజలు సేవ చేసేందుకు కృషి చేద్దాం ▶▶ ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29) : ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులకు అందేలా అధికారులుగా మనం కృషి చేద్దామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కలెక్టరేట్‌లో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించే సూప రిటెండెంట్లు, ఎన్యూమినేటర్ల శిక్షణ కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆర్డీఓలు, తాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా ప్రణాళిక అధికారులతో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా తాను ఈ జిల్లాకు కలెక్టర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు. రంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహించే అవకాశం రావడం, ఈ అవకాశాన్ని బాధ్యతగా పని చేయడానికి ప్రత్యేకంగా రాష్ట్ర రాజధానికి అనుకోని ఉన్న మన జిల్లాకు అధికారిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అదే తరుణంలో జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన బాధ్యతను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో ఉద్యోగం నిర్వహిస్తే ప్రభుత్వంలో వారు పైస్థాయి ఉద్యోగులుగా ఎదుగుతారన్నారు. మిగతా 2లో



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు

# ఏర్పాట్లు షురూ...

జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్







వికారాబాద్ జిల్లా ప్రతి నిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్ధ వం తంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై తగు సూచనలను, మార్గదర్శకాలను నిర్దేశించారు. అదేవిధంగా వానాకాలం వరి ధాన్యం సేకరణకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మిగతా 3లో

# అడిగిందే ఇచ్చుకో..! అంతస్తు వేసుకో...!

- -ఇష్టారాజ్యంగా టౌన్ ప్లానింగ్ శాఖ సిబ్బంది దోపిడీ
- -70 శాతం నిర్మాణాల్లో నిబంధనల అతిక్రమణలే
- -ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి
- -జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి మునిసిపల్ ప్రజలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 29): ఇంటి దొంగని ఈశ్వరుడైనా పట్టలేరు అన్నట్టుగా తయారైంది. మేడ్చల్ పుర పాలక సంగం పరిధిలోని టౌన్ ప్లానింగ్ శాఖ అధికార వ్యవస్థ తీరు. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఈ శాఖలోనే కొందరు ఇంటి దొంగల్లా తయారైనట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. నిబంధనలను అతిక్రమించి నిర్మాణాల ద్వారా అపరాధ రుసుము లేదా ట్యాక్స్ రూపంలో ఖజానాకు చేరాల్సిన లక్షల ఆదాయాన్ని దొడ్డిదారిన దర్జాగా దండేస్తున్నారు. మిగతా 3లో

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# విజయవంతంగా నిర్వహించాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క - వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్ పోట్రు



మేడ్చల్ జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్(అక్టోబర్,29):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మల్లు భట్టి విక్రమార్క మేడ్చల్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇతర ఉన్నత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... మిగతా 3లో



# ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం నాడు ఖమ్మం జిల్లా మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి ఈ కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్‌లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను భట్టి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్రణాళికా తయారు చేయాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని,ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు సేకరించాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్దస్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే వివరాలు జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎస్ శాంతి కుమారి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, సిపిఓ సౌమ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపల్లి పాఠశాలపై

# చిన్న చూపు.!

## – వివక్ష ఎందుకు ఎంఈవో గారు

చౌదరిగూడ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): .మండల పరిధిలోని గుఱ్ఱం పల్లి పాఠశాలపై సంబంధిత అధికారులు చిన్న చూపు చూస్తున్నారని గ్రామస్థుల విచారం వ్యక్తం చేశారు. పాఠశాలకు ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు, నలుగురు ఎస్ జీ టీ లు ఉండాల్సి ఉండగా... ప్రస్తుతం ఒకరు స్కూల్ అసిస్టెంట్, ఇద్దరు ఎస్ జీ టీ లు మాత్రమే ఉన్నారని తెలి పారు. ఉన్న ఒక్క స్కూల్ అసిస్టెంట్ ను చౌదరిగూడకు దీప్యూ టేషన్‌పై పంపుతున్నట్లు చర్చించుకుంటున్నారు. గతంలో పాఠశాలలో 200 మంది విద్యార్థులు ఉండేవారని తెలిపారు. ప్రస్తుతం 80 మంది వరకు మాత్రమే ఉన్నారని చెప్పారు. దాంతో పేద విద్యార్థులు చదువుకు దూ రమ వుతున్నారని తల్లి దండ్రులు ఆందోళన చెందు తున్నారు. విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్నారు.

## డివిజనల్ కార్యాలయాలు అందుబాటులో లేక

# ఇబ్బందుల్లో నాలుగు మండలాల ప్రజలు

- ఆమనగల్లు,కడ్తాల్, తలకొండపల్లి మండలాలకు వివిధ సబ్ డివిజన్ కార్యాలయాలు కందుకూరు, షాద్‌నగర్‌లో
- మాడ్గుల మండల ప్రజలకు కోర్టు మినహా ఇబ్రహీంపట్నం, మన్నెగూడలో మిగతా డివిజన్ సేవలు
- ఆమనగల్లులో అన్ని సబ్ డివిజనల్ కార్యాలయాల ఏర్పాటుకు ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపి మల్లు రవిలు ప్రత్యేక చొరవచూపాలంటున్న స్థానికులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): పాలనా సౌలభ్యం కొరకు గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలను మహబూబ్‌నగర్ జిల్లా నుండి రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసింది. అయిదే అందుకనుగుణంగా వసతులు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలం కావడంతో నాలుగు మండలాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో ప్రజలకు అవసరమైన డివిజన్ కార్యాలయాలు ఏర్పాటుచేస్తామని గత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామిలు ప్రస్తుతం వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ కార్యాలయం మినహా రాజస్వ మండలాధికారి, ఏసిపి కార్యాలయం, ఆర్టీఏ, ట్రేజరరి తదితరాలు కార్యాలయాల హామి నేటికి నీటిమూటలుగానే మిగిలిపోయి ప్రజలు ఆయా కార్యాలయాల పనులకు దూరప్రాంతాలకు వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తున్నది. గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పునర్విభజనలో భాగంగా నూతనంగా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లోని పలు గ్రామాలను కలిపి కడ్తాల్ మండలంగా ఏర్పాటుచేయగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న మాడ్గుల, తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల్ మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేశారు. అంతకుముందు కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మూడు మండలాల ప్రజలకు వివిధ డివిజన్ కార్యాలయాలు అందుబాటులో ఉండేవి. తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల్, ఆమనగల్లు మండలాలను రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసినందున ఆమనగల్లు మండల కేంద్రంలో వివిధ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటుచేయాలని అప్పట్లో ప్రజలు కోరారు. పునర్విభజన అనంతరం కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్లు మండలాలను కందుకూరు ఆర్డీఓ పరిధిలో చేర్చగా మాడ్గుల మండలాన్ని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ పరిధిలో చేర్చారు. తలకొండపల్లి, ఆమనగల్లు , కడ్తాల్ మండలాలకు సబ్ ట్రెజరీ, సబ్ రిజిష్ట్రార్ మహేశ్వరానికి వెళ్తుండగా మాడ్గుల మండల ప్రజలు ఆయా కార్యాలయాల సేవలకు ఇబ్రహీంపట్నంకు వెళ్ళాల్సి వస్తున్నది. ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల ప్రజలకు పోలీసుశాఖ ఏసిపి కార్యాలయం, ఆర్టీఓ కార్యాలయ సేవలకు షాద్‌నగర్‌లో ఉండగా మాడ్గుల మండలానికి ఏసిపి కార్యాలయానికి ఇబ్రహీంపట్నం, ఆర్టీ కార్యాలయ సేవల కొరకు రంగారెడ్డి జిల్లా మన్నెగూడకు వెళ్ళాల్సి వస్తున్నది. కల్వకుర్తి నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసిన నాలుగు మండలాల ప్రజలకు అవసరమైన ఒక్కో సబ్ డివిజన్ కార్యాలయం ఒక్కోచోట ఉండడంతో నాలుగు మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు మండలాల ప్రజలు వివిధ పనులపై సబ్ డివిజనల్ కార్యాలయాలకు వెళ్ళాలంటే ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆమనగల్లు పట్టణంలో అన్ని డివిజనల్ కార్యాలయాలను ఏర్పాటుచేయాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం ఒక్క ఫస్ట్‌క్లాస్ మెజిస్టేట్ కోర్టుతో పాటు వ్యవసాయశాఖ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఏర్పాటుచేయగా మిగతా సబ్ డివిజన్ కార్యాలయాలను విస్మరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా వుండగా ఆమనగల్లు మండల కేంద్రంలో సబ్ డివిజనల్ కార్యాలయాల ఏర్పాటుకు స్థానికంగా బిఆర్ఎస్, బిజెపిల మధ్య సఖ్యత లేకపోవడమే కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి లు ప్రత్యేక చొరవచూపి ఆమనగల్లు మండల కేంద్రంలో సబ్ డివిజనల్ కార్యాలయాలతో పాటు చిరు వ్యాపారులు, నిరుద్యోగుల ప్రయోజనార్థం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి కృషిచేయాలని ఆయా మండలాల ప్రజలు, చిరువ్యాపారులు, నిరుద్యోగులు కోరుతున్నారు.

# బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**మొదటిపేజీ తరువాయి...** మన జిల్లాలో ప్రభుత్వం నుండి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని గ్రామం నుండి పట్టణం వరకు ప్రతి పౌరులకు అందేలా కార్యచరణ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి జిల్లా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా వారి బాధ్యతను గుర్తు చేసుకుంటూ సేవకులమై సేవలందించాలన్నారు. ప్రైవేటు ఉద్యోగంలో ఆర్థికంగా ఎంత ఎదిగిన ఒకనొకస్థాయిలో చేసే తప్పులతో ఉద్యోగాల నుండి తొలగి రోడ్డున పడే వ్యవస్థలోకి వెళ్ళిపోతాం అన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగిగా మనకు అందిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా, ఉద్యోగిగా ఏమరపాటుతో, నిర్లక్ష దోరణిలో ఉంటే వారికి ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ఉద్యోగి తనతోటి ఉద్యోగులతో కలిసి మెలిసి విధులు నిర్వహిస్తూ, జిల్లాలో 100 శాతం టీమ్ వర్క్ తో జిల్లాను అభివృద్ధి చేసే దిశగా తోడ్పడాలని గ్రామ స్థాయి అధికారి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు శ్రద్దగా పని చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి జిల్లాకు ఎలాంటి నిందలు తలపెట్టకుండా బాధ్యతయుతంగా అందరం కలిసి కట్టుగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నాణ్యతగల, నిజాయితీగల అధికారిగా జిల్లాలో మెలగాలన్నారు. కలెక్టర్ తన ఉద్దేశంలో జిల్లా ఇప్పుడికే పని చేస్తున్న అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించినందువల్లనే రాష్ట్ర రాజదాని అనుసందనాల్లో విధులు నిర్వహిస్తున్నామని మరో మారు గుర్తు చేశారు. అనంతరం ట్రైనింగ్‌లో పాల్గొన్న ఎన్యూమినేటర్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా 10 శాతం ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్, ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 56 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారిగా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమిషనర్ లు, ఏంపిడిఓలను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక డేటాను ఈ నెల 30వ తారీఖు వరకు అందించాలని అన్నారు. అనంతరం పూర్తి స్థాయిలో డేటాను కనీసంగా నవంబర్ 1వ తేదీలోపు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య, ఇతర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎం.పి.డి.వోలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలపై తక్షణమే స్పందించాలి : మేడ్చల్ జోన్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి

● సైబర్ నేరాలపై, గంజాయి ఇతర మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించాలి ● డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలి ● మేడ్చల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను డీసీపీ నంద్యాల కోటిరెడ్డి




మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) :పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలపై తక్షణమే స్పందించాలని మేడ్చల్ జోన్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సాయంత్రం తనిఖీ చేసిన డీసీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాదకద్రవ్యాల పట్ల జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎలాంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని అడిగి తెలుసుకొని, పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోలింగ్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలిగే అనర్ధాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్లు శ్యామలతో పాటు సిబ్బంది ఉన్నారు.

# అడిగిందే ఇచ్చుకో..! అంతస్తు వేసుకో...!

మొదటిపేజీ తరువాయి...




టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తన కింది స్థాయి సిబ్బంది కనుసన్నల్లో దోపిడీ హవా నడుసున్నట్లు తెలియవ స్తోంది. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో టౌన్ ప్లానింగ్ శాఖలో సాగుతున్న ఈ దోపిడీ ద్వారా నెలకు సుమారు రూ. కోటికి పైనే ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు ఉన్నాయి.

**రోజు రోజూకూ అభివృద్ధి చెందుతూ..**

మహానగరంగా విస్తరిస్తున్న మేడ్చల్ పురపాలక సంఘంలోని టౌన్ ప్లానింగ్ శాఖలో అక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో గృహాలు, అపార్ట్మెంట్లు, వ్యాపార సముదాయాలు భారీగా నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే గత కొన్నేళ్లుగా అడ్డగోలు దోపిడీకి అలవాటు పడ్డ అధికారులకు, అక్రమంగా కోట్లు దండుకోవాలనుకునే దళారీ నేతలకూ వరంగా మారింది. నిర్మాణం జరుగుతుందంటే చాలు... ఆ నిర్మాణం వద్ద నలుగురైదుగురు గద్దల్లా వాలిపోతున్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది ద్వారా కథలు నడుపుతూ.. అధికారికంగా అనుమతి కోసం ప్రభుత్వానికి చెల్లించే దానికంటే అధిక సొమ్మని వసూళ్లు చేస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. టౌన్ ప్లానింగ్ శాఖలో చేతివాటం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తో పాటు సిబ్బంది రియల్ వ్యాపారలతో, బిల్డర్లతో కుమ్మక్కై మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇట్టి అక్రమాలను సంబందిత జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని,ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని మున్సిపల్ ప్రజలు కోరుచున్నారు.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాంః బట్టు నాగిరెడ్డి, కమిషనర్ మేడ్చల్** పురకపాలక సంఘం పరిధిలో నిర్మించిన, నిర్మిస్తున్న నిర్మాణాల విషయంలో త్వరలోనే పూర్తి వివరాలు సేకరించి అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం.

# ఒంటిపై పెట్రోల్ వేసుకొని వ్యక్తి ఆత్మహత్య





ఘట్కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 29):ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్కేసర్ లో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ మున్సిపాలిటీ ఈడబ్ల్యూఎస్ కాలనీకి చెందిన బర్ల శివ జీవితంపై విరక్తి చెంది చిన్న చెరువు సమీపంలోని చింత చెట్టు వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు శివ గత కొంతకాలంగా ఆర్థిక, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ఏర్పాట్లు షురూ..

మొదటిపేజీ తరువాయి...

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, అనసూయ సీతక్క లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అభిప్రాయాలను, సూచనలను చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట కలెక్టరేట్ నుండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండేలా మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో సర్వే చేపట్టేందుకు వీలుగా 2045 మంది ఏనుమరేటర్లు, 205 మంది సూపర్వైజర్లు అవసరం ఉండగా అదనంగా పది శాతం సిబ్బందిని సమకూర్చుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో విధులు నిర్వహించిన ఆపరేటర్ల సేవలను తీసుకుంటామని ఆమె వివరించారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సిపిఓ అశోక్ లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

# విజయవంతంగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

**సమగ్ర కుటుంబ సర్వే కు అవసరమైన శిక్షణ అందించాలి: కలెక్టర్ గౌతం**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అధికారులతో మాట్లాడుతూ...సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల, జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేసి వారి సేవలను తీసుకోవచ్చని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి,మున్సిపల్ కి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్త, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాగులపల్లిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

● హాజరైన ఎస్ పి నారాయణ్ రెడ్డి, డి ఎస్ పి బాలకృష్ణ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి నారాయణ రెడ్డి



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పి నారాయణ రెడ్డి

పెద్దెముల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః పెద్దేముల్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ కె. నారాయణ్ రెడ్డి, తాండూరు డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి, తాండూరు రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. నాగుల పల్లి గ్రామంలో మొత్తం 35 సీసీ కెమెరాలను పెద్దేముల్ ఎస్ఐ గిరితో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేర నియంత్రనలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ఉంటుందని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని, గ్రామస్తులు అంతా కలిసి ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు చాలా ఆనందంగా ఉందని, ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనికి వచ్చిన వారికే అటెండెన్స్ వేయాలి

● ఫిల్డ్ అసిస్టెంట్లు మస్టర్లు చూపడం లేదంటున్నా ఉపాధి కూలీలు




దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః ఉపాధి హామీ పథకం కింద కూలీలతో జరిగే పనుల్లో ఇక నుండి పనికి వచ్చిన వారికీ మాత్రమే అటెండెన్స్ వేయాలని దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి అన్నారు. మంగళవారం దోమ గ్రామ పంచాయతీ ఆవరణలో 2023-24 సంత్సరానికి జరిగిన గ్రామ స్థాయి సామజిక తనిఖీ కార్యక్రమం గ్రామస్తులు, ఉపాధి పని కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉపయోగ పడే పనులను గుర్తించడంలో యంత్రాంగం విఫలం అవుతుందని,కనీసం జరిగే పనులకన్నా కూలీలకు కష్టానికి దగ్గ వేతనాలు అందడం లేదని డిఆర్పి సైదులుకు పిర్యాదు చేశారు. కూలీలు బొక్క శ్రీనివాస్, బోయిని వెంకటయ్య,మల్కాపురం సత్తయ్యలు ఉపాది పనికి రాని వారికీ అటెండెన్స్ వేసి పనికి వచ్చే వారికీ పనికి దగ్గ కూలి రావడం లేదని అందుకు ఫీల్డ్ అసిస్టెంట్లే బాద్యులు అని కూలీలు తెలిపారు .గ్రామం మొత్తం గత సంత్సరం నిర్వహించిన పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్ చాలా తప్పులు చేశారని, వారి స్వంత కుటుంబంతో పాటు అనేక కుటుంబాలకు పనికి రాకున్నా వేతనాలు అందించారాని స్వయంగా కూలి పొందిన వారే చెపుతున్నారనీ అని డిఆర్పి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్‌రాజిరెడ్డి

సైదులుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఏ బాలమణి,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, స్థానిక నాయకులు సొసైటీ డైరెక్టర్ జె. వెంకటయ్య,శివకుమార్ రెడ్డి,రమేష్ గౌడ్, యాదయ్య గౌడ్, మల్లేష్ యాదవ్, వెంకటేష్,నిరంజన్ రెడ్డి,ఎఫ్ఏలు రాములు, నర్సింలు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి
- బీజేపీని బలోపేతం కావడానికి పార్టీ సభ్యత్వం తీసుకోవాలి
- దెబ్బడగూడలో సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న దేవేందర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 29): దేశ అభివృద్ధి భారతీయ జనతా పార్టీలో అధికారంలో ఉంటే సాధ్యమని మహేశ్వరం అసెంబ్లీ బీజేపీ కన్వినర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి అన్నారు.బీజేపీ సభ్యత్వంలో భాగంగా మంగళవారం కందుకూరు మండలం దెబ్బడగూడలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిర్వహించారు. ఈసందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... గత పది సంవత్సరాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకతక్వంలో దేశం అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు, యువత బీజేపీ సభ్యత్వం తీసుకోవాడానికి ముందుకు రావడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తాచాటుతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, కళ్ళెం సుధాకర్‌రెడ్డి, సురసాని భూమిరెడ్డి, దేరంగుల శ్రీరాములు, ఎల్మటి అశోక్‌రెడ్డి, సామల దయాకర్‌రెడ్డి,కళ్లెం వేణుగోపాల్‌రెడ్డి, బండ నర్సింహ, మోటే జంగయ్య, బండ బిక్షపతి, బడక శ్రీనివాస్, కళ్లెం సందీప్‌రెడ్డి, దేరంగుల రామకృష్ణ, నీలం భిక్షపతి, కర్రె అరవింద, దేరంగుల గణేష్, చెంచు అనిల్, వస్సురి శ్రీను, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- హోదాలు మరిచి బాల్య మిత్రులా కలిసి పోయిన నేటితరం
- కోలాహలంగా మారిన నాదర్గుల్ ఉన్నత పాఠశాల
- పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న నేటితరం




బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 29): 27ఏళ్ల నాటి బాల్యమిత్రులు కలిస్తే ఎంతో ఆనందంగా గడుపుతారో నేటితరం యువత చూడాల్సిన మధుర ఘట్టం నాదర్గుల్ ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. 1997 - 98 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులంతా ఒకచోట చేరి సందడి చేశారు. స్కూళ్లలో క్లాస్ రూమ్లలో ఆంగ్లం మాస్టర్ హిందీ టీచర్ కొట్టిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నేటి హోదాలు మరిచి బాల్య మిత్రులా కలిసి పోయి కోలాహలంగా మారిన నాదర్గుల్ ఉన్నత పాఠశాల లో ఆనందంగా గడిపిన పూర్వ విద్యార్థులు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, నాడు చదువులు చెప్పిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. వారి నేటి వృత్తులు, ఉద్యోగాలను సందడి చేసి భవిష్యత్తులో స్కూలుకు తమ వంతు సహకారం చేస్తామని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థుల అపూర్వ గా వంటలు.. ఆటలాడి పెద్దరికాన్ని మరిచి.. బాల్యంలోకి వెళ్లారు.

# మజీద్‌పూర్ సీలింగ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం

- అబ్దుల్లాపూర్మెట్ తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి
- తహశీల్దార్‌కు వినతిపత్రం అంజేసిన సీలింగ్ రైతులు
- అక్రమార్కులకు సహకరించిన అధికారులపై చర్యలు తప్పవు : తహశీల్దార్

అబ్దుల్లాపూర్మెట్, మేజర్ న్యూస్ (అక్టోబర్- 30) : ఎన్నో ఏండ్ల నుంచి కొనసాగుతున్న మజీద్ పూర్ సీలింగ్ భూ వివాదాన్ని పరిష్కరించి.. భూ బాధితులకు (రైతులకు) న్యాయం చేయాలని కోరుతూ మజీద్ పూర్ సీలింగ్ భూ బాధితులు మంగళవారం అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మజీద్ పూర్ గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 181, 193,0163, 164లో 17 మందికి చెందిన 18 ఎకరాల సీలింగ్ భూములను కొంతనుంది అక్రమార్కులు అధికారులతో చేతులు కలిపి ప్రభుత్వం ఇచ్చిన సీలింగ్ భూమి సర్టిఫికెట్ పొందిన రైతులకు తెలియకుండానే సేల్ డీ చేసిన విషయాన్ని వివరించామని తెలిపారు. అట్టి సేలే డీడ్ ను వెంటనే రద్దు చేయాలని ఇప్పటికే పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నామని తహశీల్దార్ కు తెలిపారు. 1970లో గ్రామానికి చెందిన 140 కుటుంబాలకు 243 ఎకరాల సీలింగ్ భూమిని కెటాయించి సర్టిఫికెట్లు సర్వే నెంబర్ల ప్రకారం పోజిషన్ ఇచ్చారని వివరించారు. కానీ ఇంత వరకు రైతులకు పాసుపుస్తకలు జారీ చేయాలేదన్నారు. పేద రైతులకు ప్రభుత్వం ఇచ్చిన సీలింగ్ భూమిని కాపాడాలని రైతులకు న్యాయం చేయాలని సీలింగ్ భూమి పొందిన 143 కుంటుబాల రైతులకు పాసుపుస్తకాలు మంజూరు చేయాలన్నారు. అట్టి భూములలో ఎలాంటి నిర్మాణాలు చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని తహసీల్దార్ ను భాదిత రైతులు కోరారు.

నిర్మాణాలు ఆపండి: తహసీల్దార్



సీలింగ్ భూముల రికార్డులను పరిశీలించి రిపోర్ట్ పూర్తయ్యే వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని ఏవైనా నిర్మాణాలు. జరిపితే తక్షణమే నిలిపివేయాలని ఆర్ ఐ నిజాముద్దీనేను అబ్దుల్లాపూర్మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. అతి త్వరలో భూములు.. భూ రికార్డులు పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తానని హామీనిచ్చారు. రికార్డుల ప్రకారం ఏది ఉంటే అది ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. భూ రికార్డులు మీకు అనుకూలంగా ఉండే మీకు న్యాయం జరుగుతుందని హామి ఇచ్చారు. తొందరలో సీలింగ్ భూ సమస్య రిపోర్ట్ తయారు చేసి రైతులకు కూడా తెలియజేస్తామని తహసీల్దార్ భాదిత రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, నర్సింహా, రమేశ్, జంగయ్య, కావలి యాదయ్య, గోపాగోని బాలయ్య, కావలి. సాయికుమార్, ఎడ్ల వీరయ్య, గోపాగోని దర్శన్, బొడిగి బాలెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి గౌడ సంఘం నాయకుడి ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): మాడ్గుల మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పులిజాల మైసమ్మ అనే వృద్ధురాలు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందింది. ఈ మేరకు రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ ద్వారా విషయం తెలుసుకున్న కలకొండ గ్రామానికి చెందిన గౌడసంఘం నాయకులు చింతపల్లి వెంకటయ్యగౌడ్ మంగళవారం మృతురాలి కుటుంబీకులను పరామర్శించి వ్యక్తిగతంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు అన్నెపాక యాదయ్య, అప్పెపాక జంగయ్య, అన్నెపాక పెద్దయ్య, మృతురాలి కుటుంబీకులు ఉన్నారు.

# ప్రజాసేవ నిరంతరం ప్రజల కోసం పోరాటం

★మీర్‌పేట్ 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 29): ప్రజాక్షేత్రంలోనే ఉంటూ పనిచేస్తున్నటువంటి విధానాల ప్రజాసేవ నిరంతరం ప్రజల కోసం పోరాటం చేస్తానని 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ అన్నారు. సోషల్ మీడియాలో రవి నాయక్ చేసిన వివిధ ప్రచారాలు గుర్తించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా హెచ్ ఆర్ సి వారు ఆక్టివ్ నెంబర్ లైవ్ టైం గా నియమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... హెచ్ ఆర్ సి అంటే (హార్మోనిక్ సంబంధిత క్యారియర్ ) నేను చేసినటువంటి పనులను గుర్తించి నన్ను హెచ్ ఆర్ సి నెంబర్ గా నియమించినందుకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారికి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎక్కడైనా అన్యాయం జరుగుతుందని తెలిస్తే అట్టి విషయంపై తప్పనిసరిగా పోరాడుతానని కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ హామీ ఇచ్చారు.

# నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సన్నీ రెడ్డి



రాజేంద్రనగర్(మేజర్ న్యూస్ ) శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా సదాల సన్నీ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం యూత్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో గ్రామ పెద్దల సమక్షంలో సదాల సన్నీ రెడ్డిని యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా పిట్టల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మల్లెల సూర్యచరణ్ రెడ్డి , కోశాధికారిగా పడమటి త్రిభువన్ రెడ్డి, సహాయ కోశాధికారిగా నిశాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సాంబ జగదీష్ యాదవ్, జెల్లా మనోజ్ యాదవ్, సదాల సాయిరాం రెడ్డి, రామోజీరావు, పిట్టల సాయి ముదిరాజ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సదాల సన్నీ రెడ్డి మాట్లాడుతూ.... శివరాంపల్లి అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేసి శివరాంపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. శివరాంపల్లి లో జరిగే పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. శివరాంపల్లి నేతాజీ యూత్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్



ఫరూఖ్‌నగర్, మేజర్ న్యూస్ (అక్టోబరు 29) : విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్స్ పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలో విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు ఏక కాలంలో స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని కోరారు. పెండింగ్ బకాయిల కారణంగా పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాల యాజమాన్యాలు భవనాలకు అద్దెలు కట్టలేక కష్టాల పాలవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమ సర్టిఫికెట్ల కోసం కాలేజీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా విద్యార్థుల సమస్యలు ఇదే విధంగా ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పాత పద్ధతే కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు సుమయిర్, శివ, నాయకులు సాగర్, అఖిల్, యశ్వంత్, తరుణ్, చందు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): ఓటు హక్కు ప్రాముఖ్యతపై యువతలో అవగాహన కల్పించి ఓటర్ గా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. మంగళ వారం కలెక్టరేట్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఓటరు ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమావేశం నిర్వహించి ఓటర్ ముసాయిదాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అక్టోబర్ 29 నుండి నవంబర్ 28 వరకు నూతనంగా ఓటరు నమోదు, ఏవైనా మార్పులు చేర్పులతో పాటు ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించే దిశగా జాబితాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదుకు నవంబర్ 28వ తేదీ చివరి తేది వున్నందున నవంబర్ 9, 10 తేదీలలో ఓటుర్ నమోదుకు బూతు స్థాయిలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్విని చూసుకొని ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేసుకోదలచిన వారు ఫారం-8 ద్వారా అదేవిధంగా ఫారం-6 ద్వారా నూతన ఓటరుగా నమోదుకై దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 1133 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఓటర్ ముసాయిదా జాబితాలో 9,90,858 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 4,88,679 మంది పురుషులు, 5,02,144 మంది స్త్రీల ఓటర్లతో పాటు 35 మంది ఇతర ఓటర్లుగా నమోదయ్యారని ఆయన తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,68, 583 మంది ఓటర్లకు గాను 1,34,482 మంది పురుషులు, 1,34,092 మంది లు, 9 మంది ఇతర ఓటర్లు ఉన్నారన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో 2,32,884 మంది ఓటర్లు నమోదు కాగా 1,15,531 మంది పురుషులు, 1,17,339 మంది లు, 14 మంది ఇతర ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,45,941 ఉండగా 1,19,081 మంది పురుషులు 1,26,853 మంది స్త్రీలు 7 గురు ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గం లో 2,46,450 మంది ఓటర్లలో 1,19,585 పురుష ఓటర్లు ఓటర్లు కాగా 1,23,860 మంది స్త్రీల ఓటర్లతో పాటుగా 5 మంది ఇతర ఓట్లు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ డి.ఉష్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తి విక్రయించాలి

● ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



కాటన్‌మిల్‌యాజమాన్యంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): మండల పరిధిలోని అగ్గనూర్ సమీపంలో గల మారుతి కాటన్ మిల్లు వద్ద సిసిఐ వారు ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులు పత్తి పంటను సీసీఐ కోనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆయన సూచించారు.మూడు పత్తి మిల్లులను సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా ప్రభుత్వం నోటిఫై చేసిందన్నారు. అగ్గనూర్, దౌలాపూర్,చెన్నారం పత్తి మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తికి క్వింటాల్‌కు రూ.7,521 ప్రభుత్వం ధర ప్రకటించిందని,8 శాతం తేమ ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని,తేమ శాతం పెరిగినచో మద్దతు ధర తగ్గుతుందన్నారు. 9 శాతంనకు రూ.7,445.79, పది శాతానికి రూ.7,370.58,11 శాతానికి రూ.7,295.37, 12 శాతానికి రూ.7,220.16 చెల్లిస్తారని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సయ్యద్ పేరోజ్ వివరించారు.పత్తిలో తేమ శాతం 12కంటే ఎక్కువ ఉన్నట్లైతే సీసీఐ కొనుగోలు చేయదని తెలిపారు.రైతులు తమ పత్తిని తేమ శాతం తక్కువగా ఉండేలా ఆరబెట్టి, చెత్తాచెదారం లేకుండా శుద్ధి చేసి సమీపంలోని కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి,తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,డైరెక్టర్లు రాజు, మొగులప్ప,మాజీ కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, తాండూర్ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్,యాలాల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప,హన్మంత్ ముదిరాజ్, సీనియర్ నాయకులు గురురాజు జోషి,మాజీ మండల అధ్యక్షులు భీమప్ప,సీసీఐ యాజమాన్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మహిళా సంఘంలో దుర్వినియోగం అయిన నిధులను రికవరీ చెయ్యాలి

## విధులు దుర్వినియోగం చేసిన వి‌ఓఏని తొలగించి కొత్త వి‌ఓఏను నియమించాలి




దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): మహిళా సంఘాలకు ప్రభుత్వాలు అనేక రకాలుగా రుణాలు అందజేస్తూ వారి యొక్క ఆర్థిక ప్రగతికి కృషి చేస్తున్నాయి. మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి రుణాలు పొంది వాటి చెల్లింపులు కొనసాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో పరిగి నియోజక వర్గం దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో శివ శ్రీ మహిళా సంఘానికి సంబందించి గతంలో లావాదేవీల విషయంలో నిధులు దుర్వినియోగం కావడంతో అధికారులు దానిపై స్పందించి నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అతనిని విధుల నుండి తొలగిస్తూ దుర్వినియోగం అయిన నిధులను రికవరీ చేయాలని, దానితో పాటు సంబంధిత మండల అధికారులకు జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఇట్టి విషయంలో మండల స్థాయి అధికారులు మాత్రం నిధుల రికవరీ విషయంలో ఉదాసీనత వహిస్తున్నారని పలువురు మహిళా సంఘాల సభ్యులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. నేటికీ దుర్వినియోగం అయిన నిధులలో కొంత మొత్తం ఇంకా రికవరీ చేయలేదని, అంతేకాక గ్రామ సంఘం ఆద్వర్యంలో జూలై నెలలో నూతన వి‌ఓఏ నియామకం కోసం తీర్మానం చేయగా అధికారులు మాత్రం దాన్ని పట్టించుకోవడం లేదని,తద్వారా మహిళా సంఘాల సభ్యులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# నవంబర్ 9, 10 తేదీలో స్పెషల్ క్యాంప్

● 18 సంవత్సరాలు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలి ● తహసిల్దార్ సాజీదా బేగం



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ సాజిదాబేగం

ధారూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): వచ్చే నెల నవంబర్ 9,10 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమము నిర్వహించి నూతన ఓటర్ల నుండి దరఖాస్తులు స్వీకరించాలనీ ఎన్నికల నమోదు సహాయ అధికారి తహసిల్దార్ సాజీదా బేగం అన్నారు. మంగళవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో మండల పరిధిలో గల బూత్ లెవెల్ అధికారుల తో బిఎల్ఓ సూపర్వైజర్లతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్వోలు వారి పోలింగ్ స్టేషన్లో ఓటర్ ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, వచ్చే నెల 9,10 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమాలో నూతన ఓటర్ల నుండి దరఖాస్తులు స్వీకరించాలనీ అన్నారు.ఇప్పటికీ 18 సంవత్సరాలు నిండినవారు. 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే యువతీ, యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవన్నారు. చివరి తేదీ నవంబర్ 28/11/2024 వరకు నమోదు చేసుకోవాలన్నారు.

# తాండూరు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

● సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ వెల్లడి



సమీక్షా సమావేశం దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): తాండూరు ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో వేగవంతం పెంచి పూర్తి చేయాలి అని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. తాండూరు టౌన్ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం లో మంగళవారం నాడు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పెద్దేముల్, తాండూరు, మండలాల్లోని తట్టేపల్లి... జీన్ గుర్తి రోడ్ కు సంబందించిన పనులను పూర్తి చేయాలి అని అన్నారు. ఆర్ అండ్ బి, అటవీ శాఖకు సంబందించిన సమస్య ను పరిస్కారం చేసుకొని ముందుకు సాగాలి అని అన్నారు. మిగితా రోడ్ల పనులను కూడా వెంటనే పూర్తి చేయాలి అని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో ఎవరు అశ్రద్ధ చేయరాదు అని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, అటవీ శాఖ, మున్సిపల్, రెవెన్యు, తదితర శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# కీసరలో విజయవంతంగా భాజాపా సభ్యత్వ నమోదు




భాజాపా పార్టీ సభ్యత్వాలు చేపిస్తున్న నల్ల వెంకట్‌రెడ్డి.

కీసర,మేజర్‌న్యూస్: కీసరలో భాజాపా సభ్యత్వాల నమోదు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి అద్వర్యంలో పార్టీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈమేరకు కార్యక్రమంలో పార్టీ నేతలు చిక్కుడు సత్యనారాయణ, మల్లారెడ్డి, భీమరి ఆంజనేయులు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అతిపెద్ద సభ్యత్వ నమోదు చేసిన పార్టీగా బిజెపి పార్టీ అవతరించబడుతుంది

- ప్రజల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలపై నమ్మకం సన్నగిల్లింది
- మండలంలో 15000 పదిహేను వేలు దాటిన బీజేపీ సభ్యత్వం
- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి





మొయినాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో మరోసారి అతిపెద్ద సభ్యత్వం చేసిన పార్టీగా బిజెపి పార్టీ అవతరించబోతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని కనక మామిడి గ్రామంలో బీజేపీ సభ్యత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరోసారి అతిపెద్ద సభ్యత్వం ఉన్న పార్టీగా బిజెపి పార్టీ అవతరించ పోతుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత అధికారం చేపట్టిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ చేతకాని హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను నిలువెల్లా దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అత్యధిక సర్పంచులు ఎంపీటీసీలు జేపీటీసీ లు కైవసం చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని అదేవిధంగా బిజెపి పార్టీపై నమ్మకం కల్పించడం ద్వారా స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం నమోదు 15000 దాటిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి మొర నర్సింహా రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మండల సభ్యత్వం కో ఇంచార్జి యాదయ్య యాదవ్ ,శ్రీనివాస్ నాయి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జే వెంకటేష్ ,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్ బూత్ అధ్యక్షుడు శ్రీధర్ వన్నాడ శివకుమార్ రవీందర్ రెడ్డి మహేందర్ రెడ్డి భీంచెందర్ గౌడ్ పాల్గొన్నారు.

# కందుకూరు ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన జగదీశ్వర్ రెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ (అక్టోబర్ 29): కందుకూరు రెవిన్యూ డివిజన్ అధికారిగా జగదీశ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కందుకూరు డివిజన్ రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహించిన సూరజ్ కుమార్ పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో ,తాత్కాలికంగా ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి అదనపు బాధ్యతలు నిర్వహించారు. నర్సాపూర్ రెవిన్యూ డివిజన్ కార్యాలయం నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన జగదీష్ రెడ్డికి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కందుకూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 14వరకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ

## – మాడ్గుల మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకర్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29):రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను పాడిరైతులు, రైతులు, పశుపోశకులు, జివాల పెంపకందార్లు సద్వినీయోగం చేసుకోవాలని మాడ్గుల మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకర్‌రెడ్డి కోరారు. పశువుల్లో సోకే సీజనల్ వ్యాధులను నివారించి వాటిలో రోగనిరోధకశక్తిని పెంపొందించేందుకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాలలో మాడ్గుల, ఇర్విన్ పశువైద్యకేంద్రాలకు చెందిన రెండు బృందాలు నవంబర్ 14వరకు ఆవులు, ఎద్దులు, గేదెలు, దున్నలు, దూడలకు ఉచితంగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయడం జరుగుతుందని డాక్టర్ శ్రీకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలపరిధిలోని గుడితాండలో పశుసంతతికి టీకాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రైతులు, పాడిరైతులంతా తమ పశుసంతతికి గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది శివప్రసాద్, కృష్ణ, మల్లేష్, శివ, ఖాజాపాష, గుడితాండ, అప్పారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాట్రావత్ సురేష్‌నాయక్, పల్లేటి యాదయ్య, కాస సత్యనారాయణ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఫార్మ పోలీసుల కమ్యూనిటి పాలిసింగ్



యాచారం, మేజర్ న్యూస్, (అక్టోబర్ 29): మండల కేంద్రంలోని మేడిపల్లి హైదరాబాద్ గ్రీన్ ఫార్మ సిటి పోలీసులు,జిల్లాపరిషత్ హై స్కూల్ మేడిపల్లిలో కమ్యూనిటీ పొలిసింగ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ కృష్ణం రాజు మాట్లాడుతూ... సంఘ విద్రోహ చర్యలపై పౌరుల్లో అవగాహన కల్పించి పోలీసులకు, ప్రజలకు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఏర్పార్చుకొవడంతో నేరాలను తగ్గించుకోవచ్చని అన్నారు. ఇలాంటి సమాజ హితము కోరే కార్యక్రమాలకు యువకులు, ప్రజాప్రతినిధులు సహ కరించి, నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం స్థానికుడు జీవన్ రెడ్డి సహకారంతో 100 ఆక్స్ఫర్డ్ డిక్షనరీలను విద్యా ర్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రయినింగ్ ఇన్స్టిట్యూట్ ఎల్ బి నగర్, ఇబ్రహీంపట్నం షీ టీం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

# సదర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి మజ్జిగ నరేష్ యాదవ్ ఆహ్వానం



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రామంలో నవంబర్ ఒకటో తేదీన నిర్వహించు సదర్ కార్యక్రమనికి బుద్వేల్ యాదవ సంఘము నాయకులు మజ్జిగ నరేష్ యాదవ్ మజ్జిగ శివ యాదవ్ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందచేశారు ఈ సందర్బంగా యాదవ సంఘము నాయకులు మాట్లాడుతూ సదర్ కార్యక్రమానికి కులామతాలకు అతీతంగా అందరూ పాలుగొని సదర్ ను విజయవంతం చేయాలనీ కోరారు.

# గ్రంథాలయ చైర్మన్ ను కలిసిన విద్యార్థులు

## అదనంగ సమయం కేటాయింపు.. ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 29 ) :రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో నేడు గ్రూప్ 2 కు సిద్ధమవుతున్న దాదాపు 120 మంది విద్యార్థులు నేడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిని కలిసారు విద్యార్థులు రాత్రిపూట పది గంటల వరకే గ్రంథాలయం సమయం ఉన్నందున, సమయం సరిపోవడం లేదని మరియు అదేవిధంగా మాకు భోజన వసతి కల్పించాలని కోరుతూ విద్యార్థులు చైర్మన్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. వారి యొక్క విజ్ఞప్తి మేరకు రాత్రి సమయం 10–00 గంటల నుండి 12–00 వరకు ,2 గంటలు అదనంగా గ్రంథాలయం తెరిచి ఉంటుందని మరియు వారికి 120 మంది విద్యార్థుల కు 45 రోజుల వరకు భోజనం తన వ్యక్తిగత సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సోషియో ఏకానమిక్ ఎంప్లాయిమెంట్ పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వే వచ్చే నెల నుండి ప్రారంభం

## డిప్యూటీ కమీషనర్ రవి కుమార్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సోషియో ఏకా నామిక ఎంప్లాయిమెంట్ పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వే రాజేంద్రనగర్ లో వచ్చే నెల నుండి ప్రారంభం అవుతుంది అని జీహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ రవి కుమార్ తెలిపారు అందులో భాగంగా ఇన్యూమిరేటర్ లను బ్లాక్ వైస్ గా విభజించి వారికి శిక్షణ తరగతులను నిర్వహించం అన్నారు రాజేంద్రనగర్ సర్కిల్ లో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి కుటుంబం వ్యక్తిగత ఉపాధి వివరాలు సేకరించి ప్రభుత్వం చెప్పటబోయే సంక్షేమ స్కీం లను మెరుగు పరిచడానికి ఉపయోగపడుతుంది అన్నారు.

# రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాగులపల్లి సంగారెడ్డి



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్)శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యన విశ్వవిద్యాలయ నూతన ఉప కులపతిగా నియమితులైయిన రాజి రెడ్డి కి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపిన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి పూర్వ విద్యార్థులు, అనిల్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి ,సంగారెడ్డి, రాకేష్, సాయికిరణ్ ఇతర విద్యార్థులు. పలు సమస్యలపై విసి తో చర్చించడం జరిగింది అని విసీ సానుకూలంగా స్పందించారు అని విద్యార్థులు తెలిపారు.

# ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 29): ఆదర్శ పాఠశాలలో బదిలీపై వె ళ్లిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. మంగళవారం మండంలోని నేదునూరు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు 11 సంవత్సరాల అనంతరం బదిలీ కావడంతో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2015–16 పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారు బోధించిన పాఠ్యాంశాలు జీవితాన్నే మార్చాయని సంతోషాన్ని వారితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**● కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి**

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః సైబర్ మోసాలు, మాధకద్రవ్యాల పట్ల కలుగు అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ మంగళవారం తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ పోలీసుల కవాతు, సిబ్బంది యూనిఫాం, సామాగ్రి కిట్టును తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను, కేసుల నమోదు వివరాలు, భౌతిక స్థితిగతులను, స్టేషన్ ఫంక్షన్ హల్, వర్టికల్ సిస్టమ్ అమలు, రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్ధాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 247 గస్తీ నిర్వహించాలన్నారు. స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్ధాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలోని తాండూరు నియోజకవర్గం చాలా సున్నితమైన ఏరియా కావడంతో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని, అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని అన్నారు. రోడ్ ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్దల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సీసీ కామెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని, అపరిచితుల సమాచార సేకరణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక తరలింపు పై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి చౌరస్తాలో సీసీ కెమెరాల ఏర్పాటు చెయ్యాలని సిబ్బందికి సూచించారు ప్రమాదాల నివారణలకు సూచిక బోర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి,రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై విఠల్ రెడ్డి, ఏఎస్ఐ రాజశేఖర్ రెడ్డి పవన్ పోలీస్ కానిస్టేబుల్లు సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్పి




# హత్యాయత్నం చేసిన ఉపాధ్యాయుడిని విధులు నుంచి తొలగించాలి

**● అదనపు కలెక్టర్, డిఈవోకు ఫిర్యాదు చేసిన బాధితులు**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః తమ కుటుంబ సభ్యులపై హత్యాయత్నం చేసిన అంతారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కావలి బసయ్యను విధుల నుంచి తొలగించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్, డిఈఓకు కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామ పంచాయతీకి చెందిన బాధితులు చంద్రమౌళి కుటుంబ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఆరు రోజుల క్రితం రాత్రి సమయంలో తనపై, కుటుంబ సభ్యులపై పక్కా ప్రణాళికతో కావలి బసయ్య,వారి కుటుంబ సభ్యులు కలిసి మా ఇంట్లో చొరబడి హత్యాయత్నం చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కావలి బసయ్యతో తమకు ప్రాణహాని ఉందని కావున విధుల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని కోరారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేయాలి


ఆంజనేయులు సన్మానిస్తున్న దృశ్యం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః కుల్కచర్ల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టబోతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజును పరిగి నియోజకవర్గం పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో చురకైన పాత్ర పోషిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ఉన్నతికి కృషి చేసిన ఆంజనేయులు సేవలను గుర్తు చేశారు. మరిన్ని ఉన్నతమైన పదవులు అనుభవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ పరంధాములు, స్థానికులు శ్రీనివాస్, బాలు, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**● బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే**

**● నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలి ● అదనపు కలెక్టర్ రాధికా గుప్త**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ప్రధాన ఉద్దేశం రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ఈ సర్వే అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై మంగళవారం మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి శేఖర్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టరు సూపర్ వైజర్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. సిపిఓ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో సర్వే ఎలా నిర్వహించాలని, డేటాను ఎలా సేకరించాలి, సర్వేలో ఎదురరుయ్యే సాధారణ సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే విషయాల పై వివరంగా అదనపు కలెక్టరు సూచనలు అందించారు. ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన ఈబిలో ప్రతి కుటుంబాన్ని క్రమపద్దతిలో జాబితా తయారు చేసి ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించాలని, అనంతరం హౌజింగ్ లిస్ట్ అయిన ప్రతి ఇంటి ముఖ్య ద్వారానికి ప్రక్కన స్టిక్కర్ ని అతికించాలన్నారు. ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా, మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబయజమాని నుండి సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచబడతుందన్నారు. ఎన్యూమరేషన్‌లో నింపిన షెడ్యుల్ ఫారాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఎన్యుమరేటర్ నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వచ్చి ఆపరేటర్ తో డేటా ఎంట్రీని పూర్తి చేయించాలన్నారు. సూపర్ వైజర్లు ఫీల్డ్‌లో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలన్నారు. ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంచుకుని ఇఆ ఇండ్లను సందర్శించి డేటాను మరలా తనిఖీ చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో కిందిస్థాయి ఎన్యూమరేటర్లకు మార్గదర్శకంగా వ్యవహరిస్తూ సహాయం అందించాలన్నారు. సర్వే సమర్ధవంతంగా నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం సర్వేకు సంబంధించిన నిర్ణీత ఫారాలను ఏవిధంగా పూరించాలనే అంశం పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



# ఎస్బిఐ ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న మేనేజర్‌ను విధుల నుండి తొలగించాలి


నోడల్ అధికారికి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 28)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వినోద్ కుమార్ ను విధుల నుండి వెంటనే తొలగించాలని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్బిఐ బ్యాంక్ నోడల్ అధికారి యాదగిరి తనిఖీ చేసేందుకు వచ్చారు. అక్కడకు చేరుకున్న కాంగ్రెస్ నాయకులు మేనేజర్ వినోద్ కుమార్ ఖాతాదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, ఏదో ఒక రకమైనటువంటి సమస్యను చూపిస్తూ తీరా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే బ్యాంక్ మేనేజర్ విడుదల నుండి తొలగించి కుత్త మేనేజర్ ను నియమించాలని కోరారు. దీని పట్ల నోడల్ అధికారి యాదగిరి స్పందిస్తూపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు జలిల్, వెంకటేశం, అమృత్తయ్య, ఎల్లయ్య, కృష్ణ, ఆంజనేయులు, శ్రీనివాస్, కృష్ణ, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌లకు పట్టుబడ్డ బైక్‌ల దొంగ


పట్టుబడ్డ బైక్‌ల దొంగ

పరిగి మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః తరుచూ బైక్‌లను చోరీ చేస్తున్న వ్యక్తి పట్టుబడ్డట్లు పరిగి ఎస్ఐ సంతోష్ పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి కొడంగల్ ఎక్స్ రోడ్ నందు వాహనాలు తనిఖీ చేస్తూండగా బొమ్మరాసపేట వైపు నుండి ఒక ఫ్యాషన్ బైక్ పై సుమారు 38 సంవత్సరాల వయసు గల వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడం జరిగిందన్నారు. అతని విచారించగా వాహనానికి సంబందించి సరైన పేపర్లు చూపించకపోవడంతో అతనిపై అనుమాన ం వచ్చి విచారించారు. అతని పేరు నట్టలి హనుమంతు నివాసము ఎరుపు మల్ల గ్రామము బొమ్మరాస్‌పేట్ మండలము అని విచారణలో తెలిపాడు. గతంలోనే నిందితుడు 2022 సంవత్సరం నుండి పరిగి తాండూరు ప్రాంతాలలో టు వీలర్ బైక్స్ మరియు ఆటోలు దొంగతనం చేసిన కేసులలో ఇదివరకే జైలు శిక్ష అనుభవించాడని నిందితునిలో ఎలాంటి మార్పు రాలేదని పరిగి ప్రాంతంలో మూడు బైకు దొంగతనాలు మరియు ఒక స్కూటీ దొంగతనం చేసినట్లుగా నేరం అంగీకరించినట్లు తెలిపారు. బాధితుల నుండి ఇదివరకే ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేసినందున కేసుల దర్యాప్తులో భాగంగా నిందితుడి విచారించి నేర పరిశోధనలో భాగంగా అతని దగ్గర నుండ మూడు బైకులు మరియు ఒక స్కూటీ స్వాధీనం చేసుకొని రిమాండ్ కొరకు కోర్టుకు పంపించడం జరిగిందన్నారు.

# నవంబర్‌లో పకడ్బందీగా సమగ్ర సర్వే...

- మండలాల పరిధిలో తహసిల్దార్, ఎంపిడిఓలు, మున్సిపల్ పరిధిలో కమీషనర్ల పర్యవేక్షణలో సర్వే జరుగును
- డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలి
- సర్వే పనిని వేగంగా విజయవంతంగా పూర్తి చేయాలి
- అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలి
- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్


సమావేశంలో మాట్లాడుతున్న సిక్తా

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు ఇంటింటి సర్వే కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్‌లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి తహసీల్దార్,ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారి గా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమిషనర్ లు, ఎం పి డి ఓ లను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు..అంతకు ముందు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ గారికి జిల్లా అదనపు కలెక్టర్ లు లింగా నాయక్, సుదీర్ , అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహరతి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, సి పి ఓ అశోక్, జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు,తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్ సిక్తా పట్నానాయక్‌కు స్వాగతం పలుకుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్


సమావేశంలో పాల్గొన్న అధికారులు.

# మాతృదేవోభవ పితృదేవోభవ

- జన్మనిచ్చిన తల్లిదండ్రుల విగ్రహాల ఏర్పాటు


తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసిన కుమారులు

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 29): అమృతాన్ని పంచేది అమ్మ.. అనురాగాన్ని అందించేది నాన్న.. బాల్యంలో చందమామ రావే అంటూ ఆకాశమే హద్దుగా అమ్మ చేసే ఉపదేశం, నాన్న గుండెలపై ఆడుకున్న క్షణాలు మనిషి జీవితంలో చెరగని జ్ఞాపకాలు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఒక్క పూట భోజనం పెట్టడానికి వెనకాడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వారి విగ్రహాలను ఏర్పాటు చేసి వారిపై ఉన్న ప్రేమను కుమారులు చాటుకున్నారు. కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన గొల్ల బుగ్గమ్మ 2019లో మృతి చెందగా గొల్ల లక్ష్మప్ప 2023లో మృతి చెందారు. వీరికి ఐదుగురు కుమారులు ఉండగా అందులో గొల్ల తిమ్మప్ప, మల్లప్పలు తల్లిదండ్రులపై మమకారంతో తమ వ్యవసాయ పొలంలో తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. తమను ఇంత వారిని చేసిన తల్లిదండ్రుల విగ్రహాల ఏర్పాటుతో వారి రుణం తీర్చుకుంటున్నామని తెలిపారు.

## టపాకాయల దుకాణాల ఏర్పాటుకు

# పోలీస్ అనుమతి తప్పనిసరి

- ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, జనావాసలకు దూరంగా షాప్‌లను ఏర్పాటు చేసుకోవాలి : చేవెళ్ల ఏసిపి కిషన్




షాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 29) : దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసే వారు తప్పకుండా సంబంధిత పోలీస్ అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని చేవెళ్ల ఏసిపి కిషన్ సూచించారు. అందుకు గాను సంబంధిత సబ్-డివిజన్ పోలీసు అధికారి కార్యాలయం లో సంప్రదించాలని, దుకాణదారులు ఎవరైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని వెల్లడించారు. టపాకాయల దుకాణాదారులు ఈ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. టపాకాయల దుకాణాలను నెలకొల్పే వారు తప్పక సంబంధిత పోలీసు అధికారుల అనుమతి పొంది ఉండాలనీ.టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుండి ఎన్.ఓ.సి సర్టిఫికేట్ పొంది ఉండాలి. షాపుకు-షాపుకు మధ్య వ్యత్యాసం 3 మీటర్లు మరియు రెసిడెన్షియల్ /గృహనిర్మాణలకు 50 మీటర్ల దూరంలో ఉండాలనీ.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చెయ్యరాదు అన్నారు.టపాకాయల దుకాణాలలో ఫైర్ ఆక్సిడెంట్ కు సంబంధించి తక్షణం స్పందించే విధంగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసిపి తెలియజేశారు.

# దందా చేసిందెవరో త్వరలోనే బట్టబయలు

- పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదు
- దొంగే దొంగా అన్నట్టుగా బీఆర్ఎస్ నాయకుల తీరు
- బీఆర్ఎస్ మీడియా సమావేశంపై కాంగ్రెస్ ఫైర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 29) : డబుల్ బెడ్‌రూమ్‌ల ఇళ్ల విషయంలో రాజకీయ దందా చేసిందెవరో త్వరలోనే బట్టబయలు అవుతుందని, అనవసరంగా బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లు అధికారం చేతిలో పెట్టుకొని ఏ ఒక్క నిరుపేదకు కూడా ఇళ్లు ఇవ్వకుండా చోద్యం చూశారని విమర్శించారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లను పేదలకు ఇవ్వకుండా గమ్మున కూర్చున్న చేతగాని దద్దమ్మలు బీఆర్ఎస్ నాయకులు అని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్‌రూంల ఇళ్ల కోసం పేదల నుండి 3 వేల దరఖాస్తులు రాగా 1700 మందికి ఇండ్లను నిర్మించి కేవలం 1522 మందిని లబ్దిదారులుగా ఆనాడు గుర్తించారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేయకుండా ఎమ్మెల్యే చొరవతో అప్పటి కలెక్టర్ శశాంకను ఆహ్వానించి డబల్ బెడ్‌రూంల స్థితిగతులను వివరించారని గుర్తుచేశారు. అనవసరంగా బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పటికీ ఉండేవే అని కొత్తగా ఏర్పాటు చేసినవి కావన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అనే విషయాన్ని మరవకూడదని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్‌రూంలను ఇప్పిస్తామని దందా చేసిన వారెవరో త్వరలోనే బయటికి వస్తుందన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అందరి జాతకాలు బయట పెడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతి రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, చంద్రశేఖర్, ఎం.డి.ఇబ్రహీం, జమృద్‌ఖాన్, కొంకళ్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాడీ వేడిగా పెద్ద అంబర్పేట్ మున్సిఫల్ జనరల్ బాడీ సమావేశం

- అధ్యక్షతన వహించిన మున్సిపల్ ఛైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు
- 45 అంశాలకు ఆమోదం తెలిపిన కౌన్సిల్




అబ్దుల్లాపూర్మెట్, మేజర్ న్యూస్ (అక్టోబర్- 29) : పెద్ద అంబర్పేట్ మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం సోమవారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధి ఎస్ఎన్ కళ బ్యాంకెట్ హాల్ నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతన మున్సిపల్ ఛైర్పర్సన్ పండుగుల జయశ్రీ రాజు అధ్యక్షతన వహించారు. మున్సిపల్ సంబంధించిన 45 అంశాలపై జనరల్ బాడీ జెండలో పెట్టారు. ఉదయం 11 గంటలకు మొదలైన సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి 45 అంశాలకు ఆమోదం తెలిపారు. అనంతరం మున్సిపల్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ... మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్క కౌన్సిల్ సభ్యులు అహర్నిశలు కష్టపడి పని చేయాలని సూచించారు. ముఖ్యంగా మున్సిపల్ మౌలిక వసతులు వాటర్, డ్రైనేజీ, సీసీ రోడ్డు, వీధిదీపాలు వ్యవస్థలను పూర్తి చేయాలని కౌన్సిలర్లకు, అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు గ్యారల శ్రీనివాస్ గౌడ్, మోతె మణెమ్మ, వడ్డేపల్లి విద్యావతి, బొర్ర అనురాధ, పసుల రాజేందర్, దండెం కృష్ణారెడ్డి, చల్లూరి మురళీధర్ రెడ్డి, మల్రెడ్డి దీపిక, పబ్బతి లక్ష్మణ్, మద్ది నరేందర్రెడ్డి, తొండపు రోహిణిరెడ్డి, పాశం అర్చన, మండల కోటేశ్వరావు, రమావత్ పరశురాం, జోర్క గీత, ఓరుగంటి సుజాత గౌడ్, చెవుల హరిశంకర్, సిద్దంకి కృష్ణారెడ్డి, కందాడ అనుపమ, కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఖలీమ్, చర్లపల్లి శంకరయ్యగౌడ్, మున్సిపల్ కమీషనర్ ఎస్ రవీందర్ రెడ్డి, మేనేజర్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తాండూరు టౌన్‌లోని గ్రంథాలయంను

# పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా..

● జిల్లా లైబ్రరీ చెర్మన్ రాజేష్ రెడ్డి వెల్లడి



లైబ్రరీని సందర్శించిన చెర్మన్

తాండూరు మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః తాండూరు టౌన్‌లో ఉన్న గ్రంథాలయ ంను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అన్నీ సౌకర్యాలు కల్పిస్తాం అని వికారాబాద్ జిల్లా లైబ్రరీ చెర్మన్ రాజేష్ రెడ్డి వెల్లడించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచనలమేరకు ఆయన మంగళవారం నాడు తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డితో కలిసి లైబ్రరీని సందర్శించారు. లైబ్రరీ గదిలో కూర్చొని అన్నీ వివరా లు రాబట్టి నిర్మాణం అయ్యే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఇక్కడ ఆధును తన వసతులతో కూడిన నూతన భవనాన్ని నిర్మి స్తాం అని అన్నారు. అలాగే జిల్లాలో నూతన గ్రంథాలయల నిర్మాణానికి ప్రతిపా ద నలు సిద్ధం చేస్తున్నాం అని ఇందులో తాండూరు ప్రాంతం లోని లైబ్రరీ లు కూ డా ఉన్నాయి అని చెప్పారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచనలతో కరణ్ కోట్ లో ఉన్న గ్రంథాలయం భవనం నిర్మాణం కు సిద్ధం చేసినట్లు తెలిపారు. లైబ్రరీ లకు వచ్చే వారి కోసం అన్నీ సౌకర్యాలు కల్పిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, పలువురు డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉండి సేవ చేయాలి

● పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్



నూతన చైర్మన్ సన్మానిస్తున్న నాయకులు

కుల్కచర్ల మేజర్ న్యూస్(అక్టోబర్ 29)ః రైతు కుటుంబం నుంచి వచ్చిన మీరు రైతులకు సేవ చేయాలని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో నూతన చైర్మన్ ఎన్నికై బాధ్యతలను స్వీకరిస్తున్న ఆంజనేయులు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సహచరుడు రైతు బాధలు తెలిసిన వ్యక్తి నేను ఎన్నికైనందుకు నా రైతులకు అండగాఉండి సేవ చేయాలనితెలిపారు. ఈ కార్యక్రమంలో పరందాములు, జర్నలిస్టు శ్రీనివాస్, స్వామి, బాలు, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, న్యాయమూర్తి డి.బి.షీతల్



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 29)ః వికారాబాద్ మండలంలోని కొంపల్లి గ్రామ పరిధిలోని వృద్ధ ఆశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయసేవాధికారాసంస్థ సెక్రెటరీ న్యాయమూర్తి డి. బి షీతల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె నిర్వాహకులతో మాట్లాడుతూ... ఈ అనాథ వృద్దులకు ఏ లోటు రాకుండా వారికి రోజు తగు జాగ్రత్తలు చూయిస్తూ, రోజుకు శుభ్రముగా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు.తను మళ్ళీ వృద్ధాశ్రమాన్ని సందర్శిస్తానని తెలిపారు.అక్కడ ఉన్నా వృద్దులతో మాట్లాడి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగలేడ్ న్యాయవాది వెంకటేష్, డిప్యూటీ లీగలేడ్ న్యాయవాది రాము, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

● ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ భీమ్ కుమార్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ భీమ్ కుమార్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః పోలీసు అమర వీరుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా వికారాబాద్ పోలీస్టేషన్‌లో సీఐ భీమ్ కుమార్ ఆధ్వర్యం లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 150 నుండి 200 మంది విద్యార్థులు పోలీస్టేషన్ను సందర్శించారు. పోలీస్టేషన్‌లో కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిసెప్షన్, కోర్టు డ్యూటీ, స్టేషన్ రైటర్, సెక్షన్ ఇంచార్జ్, బీసీ, పెట్రో కార్, లాకప్, ఆయుధాల నిర్వహణ వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా సీఐ భీమ్‌కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు పోలీసుల విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వీరికి పోలీస్ శాఖ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించుట మరియు పోలీస్ శాఖ పట్ల మంచి దృక్పథం, స్ఫూర్తి కల్పించే సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ క్రైమ్ నేరాలు జరుగుతున్న తరుణంలో వాటిని నియంత్రించేందుకు యువత అప్రమత్తంగా ఉండి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తన జీవితాలు కాపాడుకోవాలని మరియు సమాజ శ్రేయస్సు, భద్రతల కోసం పోలీసులు అందిస్తున్న సేవలు, త్యాగాలను వివరించారు. షీ టీం, భరోసా సెంటర్, ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ మొదలగు సేవల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అత్యవసరమైన సమయం లో డైల్ 100ను సంప్రదించాలని, ఎవరైన బాలికలకు ఇబ్బందులకు గురించేస్తే షీ టీమ్ కు సంప్రదించాలని తెలిపారు.

# ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న అవుట్ నర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ప్రభుత్వం మంజూరు చేయాలి

● జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్జారామ్ గౌడ్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న లక్ష 50 వేల మంది అవుట్ నర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు సంవత్సరాల నుండి జీతాలు రావడంలేదని వారికి వెంటనే ప్రభుత్వం జీతాలు మంజూరు చేయాలని వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి తుల్జారాం గౌడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల నుంచి వస్తున్న బిల్లుల సొమ్ము విడుదలలొ తీవ్ర జాప్యం జరుగుతుందని ఉద్యోగులు పెట్టుకున్న సిలిండర్ లీవ్ వైద్య ఖర్చులు జిపిఎఫ్ రుణాలు పొదుపునిధులు తదితర బిల్లులు సంవత్సరాలతరబడి తరబడి పెండింగ్లో ఉన్నాయన్నారు. అంతేకాదు వాళ్లు పొదుపు చేసుకున్న డబ్బులను కూడ వారి అత్యవసరాలకు అందడం లేదన్నారు. పిల్లలకు పిల్లలకు చదువులకు వైద్య ఖర్చులకు ఉపయోగపడవలసిన పొదుపు బిల్లులు కూడా విడుదల కావడం లేదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తూ ఉద్యోగులకు కాంట్రాక్టర్లకు ప్రధానంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డి ఏ లు సి ఆర్ సి లు ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన వాటర్ మెన్‌ల శిక్షణ



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః
జిల్లా పట్టణ, గ్రామీణ ప్రాంతాంలోని ప్ర జలు మిషన్ భగిరథ నీటినే తాగాలని ఆర్డబ్ల్యూఎస్ ఇన్చార్జ్ ఈఈ చల్మా రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు మండల ఎంపీడీఓ కార్యా లయంలో వాటర్మెన్ల శిక్షణ ముగింపు కా ర్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సం దర్భంగా చల్మారెడ్డి మాట్లాడుతూ ...జిల్లాలో ఉన్న వాటర్ మె న్లకు ప్రధానంగా నాలుగు అంశాలు పంపుసెట్ల రిఫేర్, లీకే జీల మరమ్మత్తులు, కెమికల్ టెస్టింగ్, హ్యాండ్పంపు రిపేర్లపై శిక్షణ ఇచ్చామన్నారు .శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామా ల్లో అమలు చేయాల న్నారు. ప్రజ లకు నాణ్యమైన తాగునీటి సరఫరా చేయడంలో వాటర్మెన్లే కీలక మని సూచించారు. మిషన్ భగిరథ నీరు ఉపయోగంచని గ్రామాలు ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకరవాలని కోరారు. ఈ కార్య క్రమంలో డీఈ లు విజయ్కుమార్, తేజ్బాబు, ఏఈలు సాయి ప్రణీత్. ప్రతిభలతో పాటు వాటర్మెన్లు ఉన్నారు.



# పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి – మల్కాజిగిరి ఎసిపి ఎస్.చక్రపాణి



విద్యార్థుల ర్యాలీ.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 29) : పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని మల్కాజిగిరి ఎసిపి ఎస్.చక్రపాణి అన్నారు. పోచారం ఐటి కారీడార్ పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ఓ రాజు వర్మ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ అనంతరం విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎసిపి పాల్గొని మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పోచారం ఐటి కారీడార్ పోలీసు స్టేషన్ ఎస్ఐలు బి.నాగార్జున రెడ్డి, ఏ.కృష్ణయ్య, యం.శివకృష్ణ, బి.నాగేశ్వర్ రావు, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండాల గ్రామంలో హైమాస్ట్ లైట్లా ఏర్పాటు



దోమ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః దోమ మండలపరిధిలోని గుండాల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డినిధులతో గ్రామంలో ప్రధాన చౌరస్తా గ్రామ పంచాయితీ అంబేద్కర్ విగ్రహం దగ్గర హైమస్ట్ విధి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడిగిన వెంబడే వీధి దీపాల కు తన నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యే కి గుండాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టి కి తెస్తే సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రేస్ పార్టీ నాయకులు పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, మల్ రెడ్డి, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా నూతన డిఎం ఎచ్‌ఓగా వెంకట రవణ

● డిఎం ఎచ్‌ఓ పల్వాన్ కుమార్ మెదక్‌కు బదిలీ

వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29)ః
వికారాబాద్ జిల్లా డిఎం ఎచ్‌ఓ పల్వాన్ కుమార్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిల్లా నూతన డిఎం ఎచ్‌ఓగా వెంకట రవణను నియమిస్తూ వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహించిన పల్వాన్ కుమార్ మెదక్ డిప్యూటీ డిఎం ఎచ్‌గా బాధ్యతలు ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# రాష్ట్రాని అప్పుల కుప్పగా మార్చారు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 29) : తెలంగాణ ఆవిర్భావం తర్వాత పాలకులు రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల కుప్పగా మార్చారని షాద్‌నగర్ ఎమ్మెల్యే , ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని యూనివర్సల్ మినీ హాల్‌లో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ స్థాయి సెమినార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కట్టడంతో పాటు ప్రజలకు ఇచ్చిన హామలను నెరవేరుస్తూ వస్తుందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ఉన్నట్లు తెలిపారు. ప్రజలకు ఏదైనా ఇబ్బంది వస్తే కమ్యూనిస్టులు ప్రజల పక్షాన స్పందిస్తూనే ఉన్నారని అన్నారు. వారి పోరాటాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతునిచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొందరు కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల్లో గందరగోళం తేవడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, కలకొండ కాంతయ్య, బాలమల్లేష్, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మా రెడ్డి, నాయకులు అంజయ్య, వెంకటేష్, నర్సింహ్మా, రమేష్, కృష్ణ, రాజు, రాము, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ వెళ్తున్న అధ్యాపకురాలు జయమణికి వీడ్కోలు సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 29): తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డుకు బదిలీపై వెళ్తున్న అధ్యాపకురాలు జయమణికి వీడ్కోలు సన్మానం నిర్వహించారు. కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ ణిత అధ్యాపకురాలు జయమణి విధులలో భాగంగా ఇంటర్మీడియట్ కమీషనర్ కార్యాలయానికి బదిలీకి ప్రభుత్వం ఉత్తర్వులు వెలువడడంతో మంగళవారం కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు, అధ్యాపకులతో కలిసి జయమణికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... మీరు అందించి గణిత బోధన విద్యార్థులకు పరిజ్ఞానాన్ని అందించిదని, రాబోయే కాలంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాలకు 7 వేల రూపాయల విలువైన కానుకలను అధ్యాపకురాలు అందించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సుంకరి రమేష్,సైదులు,సర్వతాలు, రామిరెడ్డి, రామారావు, శ్రీనివాస్, రాధ, ప్రవణ,యాదయ్య, పెద్దయ్య, రాఘవులు,సుధారాణి, పాల్గొన్నారు.

## స్కిల్ యునివర్సిటీ రాక హర్షణీయం

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏకుల మహేందర్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 29): తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో కందుకూరు మండలం మీర్కాన్‌పేట్ లో అత్యాధునిక హంగులతో అంతార్జాతీయ ప్రమాణాలతో నిర్మాణమయ్యే స్కిల్ యూనివర్సిటీ రావడం హర్షణీయమని కాంగ్రెస్ నాయకుడు ఏకుల మహేందర్ అన్నారు. మంగళవారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. సీఎం రేతంత్‌రెడ్డి కందుకూరు ప్రాంతాన్ని అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నందుకు ఈ ప్రాంత ప్రజలందరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్దిలో తనవంతు కృషిని అందిస్తున్న నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డికి ఆయన దన్యవాదాలు తెలిపారు.

## సదర్ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

### సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నడికూడ యాదగిరి యాదవ్






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 29) : ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం నవంబర్ 10న నిర్వహించే సదర్ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించుకుందామని సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన నడికూడ యాదగిరి యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని యాదాద్రి గ్రాండ్ హోటల్‌లో యాదవ సంఘం సభ్యులు సమావేశమై ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా యాదగిరి యాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా నిర్వహించబోయే సదర్ వేడుకలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన యాదగిరి యాదవ్‌కు అందరు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. యాదవ సాంప్రదాయమైన దున్నపోతుల సయ్యాటను ఈ ఏడాది అత్యంత ఆడంబరంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో షాబాద్ మల్లేష్ యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, జంగ నర్సింలు యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, చక్కటి వెంకటేష్ యాదవ్, పసుల నర్సింలు యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, ఎల్గనమోని గిరి యాదవ్, తుమ్మల జగన్ యాదవ్, నక్క బాల్‌రాజ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, మల్లేష్, పద్మారం వెంకటేష్ యాదవ్, రమేష్ యాదవ్, రవి యాదవ్, మాధవులు, కృష్ణయ్య యాదవ్, రాజు యాదవ్, మురళీ యాదవ్, నడికూడ అశోక్ యాదవ్, పరశురాం యాదవ్ పాల్గొన్నారు.

## క్యూబాకు సంఘీభావంగా సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ




ఆమనగల్లు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 29): క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద నిరంకుశ, నిర్బంధాన్ని ఖండించాలని నినాదాలు చేస్తూ మంగళవారం ఆమనగల్లు పట్టణంలో సిఐటియు కార్మికుల సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఆమనగల్లు ఏరియా కన్వీనర్ కాన్గుల వెంకటయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని అమెరికా క్యూబాపై విధించిన నిర్భంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు అనుబంధసంఘాల నాయకులు, కార్మికులు స్వప్న, పెంటయ్య, చెన్నయ్య, రమేష్. పద్మ. వరలక్ష్మి, రమాదేవి, మంజుల, నాగమణి, సత్తెమ్మ, దుర్గ, శిరీష, జయమ్మ తదితరులు పాల్గొన్నారు..

## కుంచెల నాగరాజు ఆచూకీ విశాఖపట్నం నందు ఉన్నట్లు గుర్తించినం




బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 29): కుంచెల నాగరాజు మధ్యాహ్న సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కొట్టి తీసుకెళ్ళినారని తెలియడంతో కుంచేల నాగరాజు (20) తండ్రి కుంచేల వేణుగోపాల్ మీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కుంచేల వేణుగోపాల్(38) ఫిర్యాదు మేరకు ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు వెల్లడించిన వివరాలు.. జిల్లెల గూడ కమలానగరంలో నివాసి సోమవారం రాత్రి 7:00 సమయంలో పని (లేబర్) ముగించుకొని ఇంటికి రాగ ఆ సమయంలో తన కుమారుడు కుంచేల నాగరాజు కనిపించక పోవటం ఫోను స్విచ్ ఆఫ్ రావడంతో ఆచూకీ నిమిత్తం విచారణ చేసి ఏటువంటి సమాచారం లభించలేదని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కొట్టి తీసుకెళ్లారని తెలియటంతో విశాఖపట్నం నందు ఉన్నట్లు గుర్తించి, నాగరాజు ను కొట్టి తీసుకెళ్లిన వ్యక్తులను గుర్తించి వారిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు.

## మండల ప్రజలకు మల్లయ్య అందించిన సేవలు చిరస్మరణీయం

★పదవీవిరమణ పొందిన ఎంపిడిఓకార్యాలయ సబార్డినేట్‌కు సత్కారంలో మాజీ ప్రజాప్రతినిధులు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వర్తించే కోశిక మల్లయ్యకు మంగళవారం పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డితో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లయ్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కడ్తాల్ నూతన మండలంగా ఏర్పాటు నుండి మండల పరిషత్ కార్యాలయ సబార్డినేట్‌గా మల్లయ్య అందించిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, ఎంపిఓ విజయ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మండల పరిషత్ ఉద్యోగులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న ఓటీఎస్ గడువు

### - నెల 31 చివరి తేదీ - ఈ చివరి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నా ఎండి అశోక్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఓటీఎస్ పథకం వినియోగిం చుకో వడానికి ఇదే చివరి అవకా శమని ఎండీ అశోక్ రెడ్డి తెలి పారు. పథకం ఈ నెల 31 వరకు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి వినియో గదారులు ఈ అద్భుత అవకాశాన్ని ఉపయో గించు కోవాలని ఆయన కోరారు. పెండింగ్ బిల్లుల అసలు మొత్తం కట్టి.. ఆలస్య రుసుం, వడ్డీపై రాయితీ పొందాలని విజ్ఞప్తి చేశారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న నీటి బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం ఈ ఓటీఎస్ పథకాన్ని ప్రకటించింది. దీని ప్రకారం వినియోగదారులు అసలు మొత్తాన్ని చెల్లిస్తే.. ఆలస్య రుసుం, వడ్డీపై రాయితీ పొందవచ్చు. ఎంతో కాలంగా బిల్లు చెల్లించకుండా పేరుకుపోయిన మొండి బకాయిలు క్లియర్ చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశం. కాబట్టి, ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ 1న ప్రారంభమైన ఓటీఎస్ పథకం.. ఈ నెల 31 వరకు అమల్లో ఉంటుంది.

ఓటీఎస్ పథకం కింద వినియోగదారులు తమ పెండింగ్ బకాయిలు చెల్లిస్తున్నారు. కొందరు తమ దగ్గర్లోని జలమండలి కార్యాలయంలో చెల్లిస్తే.. ఇంకొందరు తమకు అనుకూలమైన విధానంలో, ఆన్ లైన్ లో చెల్లింపులు చేస్తున్నారు. వడ్డీ మాఫీ పరిధి నల్లా బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ కోసం అధికారులకు స్థాయిని బట్టి అమౌంట్ పరిధిని నిర్ణయించారు.